# దిబైగాజ

**"మధుమూర్తి"**

లేత మబ్బులు ఆకాశంలో ఆవరిసే చాలు ఆమె ఆకారం కనుపించదు; అలంకరణలు మాత్రమే అవుపిస్తాయి. ఆమెయే కనకమ్మగారు.

కనకమ్మగారికి భయపడని ప్రాణి ఆ పల్లెకాని పట్టణంలో లేదు. పట్టణంలో భర్త కూడా జమయే.

జనమంతా ఆమె ఆకారానికీ కాదు, ఆమె నోటికీ కాదు, ఆమె చర్యలకే హడలి పోతూంటారు.

"కనకమ్మగారిని ఎలా వరించాడో ఆ నరసింహంగారు?" అని లోకం కూసే చాటు కూతలకి నరసింహంగారిచ్చే జవాబు "చీకట్లో ఆమె కళ్ళు తళతళలు - మీకేం అర్థమౌతాయి?" అని.

దంపతులు ఏభమ్యోపడిని అధిగమించారు.

నరసింహంగారు చేసే ఎన్. జి. ఓ. ఉద్యోగఫలంగా, కనకమ్మగారి చాకచక్యంవల్ల వారొక ఇల్లును పల్లెకొనట్టి ఆ బస్తీలో వారు కట్టించుకున్నారు. గృహాన్ని చూసి, గృహలక్ష్మిని చూసి నరసింహంగారు వయస్సుమీరిన కొద్దీ మనిషి ముదరడం ప్రారంభించారు. నెల తిరగగానే చేతిలోపడే సంపాదన 'రాళ్ళ' విషయంలో భార్యాభర్తలిద్దరికీ అన్యోన్యమైన సంధా ఏర్పడిన ఫలితంగా వారికి గృహం ఏర్పడింది. అది వారి చేతులలోని పని అని వాదన. ఇంటికి శోభకూర్చే ఇల్లాలికి ఇంతవరకు "ఒచిన్న నలుసు" ఉద్భవించలేదు. అది వారి చేతులలోని పని కాదని వారి సంతృప్తి.

చిరకాలంగా పిల్లల చికాకునకు విదూరంగా పెరిగినందువల్ల కనకమ్మ నరసింహంగార్లకు, ప్రకృతికి విరుద్ధంగా, పసిపాపలపై ద్వేషం కలిగింది. అపజయంవల్ల తలెత్తిన ద్వేషం కాదది. అవకాశవాదులైనందువల్ల పుట్టిన చికాకే అది.

'గృహమేకదా స్వర్గసీమ' అని పాడారు కవులు. గృహపదానికి వివిధార్థాలలో పిల్లలు లేరు.

కనకమ్మగారు గృహప్రవేశం అయిన దగ్గరనుంచీ ఇంటిముందు 'టు లెట్' బోర్డు పెట్టకపోయినా ఎన్. జి. ఓ. కార్మిక సంఘసభ్యులనుంచి ఇంట్లోని వాటాకు డిమాండ్ రావడం ప్రారంభించింది.

"నరసింహారావుగారూ! మీ ఇంట్లో అద్దెకు పోర్షన్ ఉందా?" అని ఒకరు.

"వాటాకి అద్దె ఎంతండి" అని మరొకరు.

"అద్దెకిచ్చే భాగంలో గదు లెన్ని ఉన్నాయండి?" అని ఇంకొకరు.

"ఎలక్ట్రిక్ ఛార్జీలు మీవా, మావా?" అని వేరొకరు వేశే ప్రశ్నలన్నింటికి నరసింహంగారి జవాబు ఒకటే "మా ఇంటి దానిని అడగండి" అని.

వీటో ఆయన భార్య చేతిలో ఉందని తెలుసుకొన్న వ్యక్తులంతా ప్రశ్నల అనంతరం ఉత్సాహాన్ని పెంచుకోకుండా నరసింహంగారి అద్దెవాటాగురించి మరచిపోయారు. ఎన్. జి. ఓలు తెలివైనవారు.

ఇంటి యాజమాని అనిపించుకునే అదృష్టం నరసింహంగారికి కలిగింది. తోటి గుమాస్తాలంతా వాటాకోసం వేసిన ఎన్క్వైరీలన్నీ ఆయనకు నూతన విజ్ఞానాన్ని కలిగించాయి; అనుభవజ్ఞుడు అనిపించుకోడానికి కూడా అవకాశం లభించింది.

ఐదు గంటలు వినిపించగానే కుర్చీలోంచి లేచి నరసింహంగారు గృహోన్ముఖుడయాడు. ఇల్లాలు అందిచ్చిన పచ్చి మంచినీళ్లు కడుపునిండా తాగి ఈజీ చెయిర్‌లో కూర్చోగానే అర్ధాంగి ఆయన వద్దకు చేరి "ఏమండీ మన వాటాకు అద్దె ఎంత అని చెబుదామండి" అని ప్రశ్నించి కూర్చున్నది.

"ఇవాళ చాలమంది నన్ను ఆఫీసులో ఈ విషయమే అడిగారు" అన్నాడు నరసింహంగారు.

"కొంపతీసి అంకె చెప్పారేమిటి?"

"లేదు" మా ఆవిణ్ణి అడగమన్నాను."

"మంచివారండీ మీరు. మంచి యోచనపరులండీ మీరు, ముందు మీరంటే కంగారే కాని..." అని ముసిముసినవ్వులతో భర్త కళ్ళల్లోకి చూస్తూ "ముప్పై అంటోందిమా ఆవిడ అని చెప్పండి" అన్నదామె.

"ఆకలేస్తోందే...అన్నంలోకి ఏం ఉండావే?" అన్నాడు భర్త.

"కమ్మని నిమ్మ ఊరగాయ ఉందిగా... నిమ్మచేసే మేలు అమ్మయినా చేయదంటారు. కాళ్లు కడుక్కోండి." అన్నది భార్య.

నిమ్మ ఊరగాయంటే నోరూరే అలవాటు ఆయనకు తప్పింది. నిత్య భక్ష్యానికి గ్రంథాలుకూడా ఎండిపోయాయి.

"నేను చెప్పిన అంకె గుర్తుందికదూ!" అంటూ భర్తను ఆఫీసుకి మరునాడు సాగనంపిన కనకమ్మగారు సాయంకాలంవరకు ఇంటి గుమ్మం ముందు మరచెంబు నీళ్లతో కూర్చుని భర్తకోసం ఎదురు చూస్తూంది.

మరచెంబులో మిగిలిన మంచినీళ్ళతో నే భర్తయొక్క ఆఫీసుశ్రమనుతీర్చి "ఏమండీ! ఎవరైనా అద్దెకు వస్తానన్నారా?" అని అడిగింది.

"అద్దె అంకె చెప్పగానే గదుల అంకె అడిగారు?" అన్నాడు భర్త.

"కొంపతీసి అంకె చెప్పారేమిటి?"

"లేదు. మా ఆవిణ్ణి అడగమన్నాను."

"మంచివారండీ మీరు...మంచి యోచనపరులండీ మీరు......ముందు మీరంటే కంగారే కాని" అని ముసిముసి నవ్వులతో భర్త కళ్ళల్లోకి చూస్తూ "మూడు గదులే అంటోంది మా ఆవిడ అని చెప్పండి" అన్నదామె.

"ఆకలేస్తోందే!...ఇవేళ కూడా మజ్జిగ చుక్క లేదా?" అన్నాడు భర్త.

"ఈ ఒక్కపూటకీ కళ్లు మూసుకోండి. రేపటికి పెళ్లికి వెళ్లిన పెరుగమ్మి రానేవస్తుంది" అన్నది భార్య.

ఎలక్ట్రిసిటి ఇంటికి లేదు కనుక ఆ విషయాన్ని భార్యను సంప్ర

## గోడమీద బొమ్మ

రచన:

శ్రీ బలివాడ కాంతారావుగారు

ఆంధ్రపత్రిక సచిత్రవార పత్రికలో 28-1-1953 సంచికతో ఆరంభించి శ్రీ బలివాడ కాంతారావుగారి చిన్న నవల "గోడమీద బొమ్మ" సీరియల్‌గా ప్రచురించబడుతుందని మా పాఠకులకు తెలుపుటకు సంతసించుచున్నాము. – సం.



## సిద్ధముగ నున్నది.

## డాన్‌క్విక్ సెట్

(DON QUIXOTE)



మూలం:

సెరివాన్‌టెజ్

అనువాదం:

విశ్వాత్ముల నరసింహమూర్తి

వెల రెండురూపాయలు

తపాల ఖర్చు ప్రత్యేకం.

ఆంధ్ర గ్రంథమాల

మద్రాసు 1.


# ★ రీతిగౌళ ★

దించకుండానే నరసింహంగారు అందరికీ ఎరుకపరచారు.

మరునాటి సాయంకాలం నరసింహం గారు ఇంట్లో అడుగు పెట్టడంతోనే "ఏమండీ! ఈవేళ మీ ఆఫీసులో పనిచేసే ఆయనట - మీ పేరింటిగాడేనట - కుర్రవాడులా ఉన్నాడు - వచ్చి భాగం చూసి వెళ్లాడు. అతన్ని గాని వాటాలో ప్రవేశించమని చెప్పారేమిటి?" అని కనకమ్మగారు ప్రశ్నించింది.

"లేదు."

"మంచి యోచనపరులండీ మీరు" అంటుండగానే ఆమె మాటకు ఎదురువచ్చి "ఏం కారణం?" అన్నాడు భర్త.

"ఆఁ ఏం లేదు. పిల్లలున్న వారికి మన ఇల్లు అద్దెకు ఇవ్వకూడదని...మీకు చెప్పడం మరచాను ఇన్నాళ్లు"

"అదేమిటే ..మనకు లేకపోయినందుకు ఆ సరదాయేనా తీరుతుందిగా!" అన్నాడు భర్తగారు.

"నా మాటకు ఎదురు చెప్పకండి... నేనెందుకు చెప్పానో వినండి" అని విషయాన్ని స్పష్టంచేసిందామె.

ఆయన మౌనం వహించాడు.

"మీకేం తెలుసునండీ......పిల్లలుంటే ఏడుపులు, అల్లర్లు; అదీగాక ఏదీ కనుపించకపోతే బెల్లంముక్క కోసమైనా పిల్లలు చేతులు చాపుతారు. ఎందుకా ఖర్చు?" అన్నదామె.

"పోనీ నోటితో లేదనే బదులు చేతితో కాస్త పెట్టరాదూ?" అన్నాడు భర్త.

"మీ బుద్ధిలాంటిదే నాదీ అయితే, ఈ ఇల్లు కొనే శక్తి ఉండేదే కాదు. సంసారం ఖర్చు మీకేం తెలుసునని ఏడవను? ఒక్కొక్క పిల్లాడు ఐదు తులాల బెల్లం తింటాడు. మనకైతే ఆ ఐదు తులాల బెల్లం వారంరోజులు చారులోకి ఉపయోగపడుతుంది" అన్నదామె.

నరసింహంగారికీ వాదన నచ్చకపోయినా తాను చేయగలిగేది ఏమీ లేదు కనుక మౌనం వహించాడు.

నాలుగురోజులకల్లా వాళ్ళ కొత్త ఇంటి వాటాలోకి కొత్తగా పెళ్లి అయిన జంట అద్దెకు వచ్చారు. అద్దె ఇంటి ఆసామీకి నరసింహంగారి ఆఫీసులోనే పని. ఆయన పేరు ఆనందరావు. అతని భార్య పేరు లక్ష్మి.

లక్ష్మికి కనకమ్మగారికి రెండు పుష్కరాల వ్యత్యాసం ఉంది. వయసుతోబాటు విజ్ఞానములోను ఆ తేడా కనుపిస్తుంది.

"పిన్నిగారూ! ఈ రోజు 'పెళ్లిచేసి చూడు' సినిమాకు వెడదాం వస్తారా?" అని లక్ష్మి ఓ రోజు అడిగింది.

"అడుగేస్తే ఆయాస మమ్మా నాకు... రాలేను." అన్నది కనకమ్మగారు.

"జట్కాలో వెడదాం పిన్నిగారూ?"

"వద్దమ్మా! వెధవ గుర్రాలు వెనక్కి నడుస్తాయి. నీకు తెలీదు కాబోలు మన ఊరి గుర్రాలసంగతి. వాటికెప్పుడూ ఇంటి ధ్యాసే నాలాగ" అన్నది కనకమ్మగారు.

"టాక్సీలో వెడదాం రండి పిన్ని గారూ!" అన్నది లక్ష్మి.

"ఇంత బలవంతం చేస్తున్నావ్ కాని, లక్ష్మీ! అదేం సినిమాయో ఎలాగుంటుందో—తీరా వెళ్లి బాగుండకపోతే మనస్సు పీకుతుంది." అన్నది కనకమ్మగారు.

"అబ్బే ఆభయంలేదు పిన్నిగారూ! చాల గొప్ప చిత్రం అది. అందులో సందేహం లేదు" అన్నది లక్ష్మి.

"నాకెందుకు చెబుతావ్ తల్లీ! నాకళ్లెదుట నా చెల్లి పెళ్లి జరిగింది. దాని కూతురుకి కూడా నేనే పెళ్ళిచేశాను. ఇంక నేనేం పెళ్ళిళ్ళుచేసి చూడాలి చెప్పు, అందుచేత అమ్మాయీ! నువ్వు వెళ్ళిరా. మీ బాబుగారు ఒక్కరూ ఇంట్లో ఉంటారు. నేను రాకపోతే ఆయనారారు. నామాట విను. బలవంతపెట్టకు" అన్నదామె.


## శ్రీమదాంధ్ర

## మహాభారతము

ఉద్యోగపర్వము

వెల రూ 1-0-0

## టామ్ సాయర్

వెల 2 0 0

## హకల్ బెరీఫిన్

వెల రూ. 2-0-0

పోస్టుఖర్చులు ప్రత్యేకం.

## ఆంధ్రగ్రంథమాల

మద్రాసు- 1

లక్ష్మి మాటలను పెంచకుండా పిక్చర్‌కు వెళ్లి వచ్చింది.

నరసింహంగారింట్లోకి అద్దెకు ఉండే వాళ్లు రాగానే ఆయన రిటైర్ అయాడు. ఆరోజున ప్రావిడెంట్ ఫండ్ ఆయనచేతికి అందింది. లెఖ్ఖలన్నింటిని కనకమ్మగారికి సవివరంగా చెప్పాడు భర్త. కాని, అందులో నెలకు ఐదురూపాయల ఎక్కువ నిలవ రావాలని, అది రాలేదనే అనుమానం ఆమెకు తట్టింది.

మరునాడు భోజనాలయాక కనకమ్మగారు వీధి తలుపులు చేరవేసి హెడ్ గుమాస్తా గారింటికి పయనమైంది. అడుగు వేసే కొలదీ ఆమెకు ఆయాసం రావటం లేదు, ఆనందం కలిగింది.

అరగంటలో ఇంటికి వచ్చి "ఈ దొంగ లెఖ్ఖలు చెప్పటం ఎప్పుడు నేర్చుకున్నారండీ? నెలకు జీతంలో నిలవకు పోయేది పది రూపాయ లేటకదూ! మీరు నాతో పది హేను అని చెప్పారుకదూ! ఆ ఐదురూపాయల చొప్పున పన్నెండు వందల సొమ్ము ఏమైందో చెప్పండి?" అని భర్తను నిలబెట్టి అడిగింది: "అమ్మ చేసిన మేలు నిమ్మయినా చేయకపోయినందువల్ల నెలకి నా టిఫిన్ ఖర్చు ఐదు రూపాయలు అవుతూండేది." అన్నాడాయన. అది ఆయన జీవితంలో "మే డే!" (*May Duy!*)

విప్లవానంతర వాతావరణం ఆయనకు వ్యతిరేకంగానే ఏర్పడింది. పాతనిమ్మకాయకైనా ఆయన నోచుకోకుండా పోయింది. ఇదివరకు ఆయన ఇల్లాలికై ఖైదీ అయితే ఇప్పుడు ఇల్లే ఆయనకు శ్రీకృష్ణ జన్మస్థానం అయింది.

కనకమ్మగారే పగటిపూట ఇంటికి కావలసిన బజారు సామానంతా స్వయంగా కొనుక్కువస్తూండే ఆచారాన్ని అవలంబించినందువల్ల నరసింహంగారు చిల్లిగవ్వకు కూడా నోచుకోలేకపోయారు. మాజీ ఎన్. జీ. ఓ లు మూర్ఖులు.

పరుషమైన పలుకు చెప్పడానికే పురుషుడు కావాల్సిఉంది కనకమ్మగారికిప్పుడు. విరామంవల్ల ఆమెకు విశ్రాంతి తగ్గింది; ఆయనకు విసుగు పెరిగింది.

పెరటిలోని భావివద్ద స్నానం చేస్తున్న కనకమ్మగారు కంగారుగా ఆ రోజు పరుగెత్తుకుంటూ భర్తవద్దకు వచ్చి "ఆనందరావు గారిని ఇల్లు ఖాళీ చేయమని చెప్పండి" అన్నది.

"ఏం?" అని ఆయన అనలేదు, అనినట్లు ఆమెవైపు కళ్లు తిప్పాడు భర్తగారు.

"లక్ష్మికి నెల తప్పింది" అన్నది భార్యగారు. ★

## శ్రీ నిడుదవోలు వేంకటరావు

పనప్పాకం అనంతాచార్యులవారు క్రీ. శ. 1842 సంవత్సరమున ఉత్తరార్కాడు మండలమునకు ప్రధాన పట్టణమైన చిత్తూరున జన్మించిరి. వీరి పండ్రెండవ యేట తండ్రి మృతి నొందగా బ్ర. శ్రీ. కలువలపల్లి రంగనాధశాస్త్రిలవారివద్ద, సంస్కృతము, నింగ్లీషును నేర్చి, కొన్ని దినములు పచ్చయప్ప కళాశాల కనుబంధముగానున్న యొక పాఠశాలయం దుపాధ్యాయులైరి. ఆ వెనుక శ్రీరంగనాధశాస్త్రిలవారి ప్రోత్సాహమున ఎఫ్.ఏ. ప్రొఫిషెంటు పరీక్షయందు కృతార్థులై క్రీ. శ. 1869 వ సంవత్సరమున న్యాయవాది పట్టణమును బడసి న్యాయవాదులై, ప్రజాహిత జీవనమునందు పాల్గొనుచు, భాషాపోషకులై, పండితకవుల నాదరించుచు క్రీ. శ. 1908 లో కీర్తిశేషులైరి.

చెన్నపురిలో నాంధ్రభాషా పోషకులై చిరకీర్తి గడించినవారలలో ఆనందాచార్యులుగా రొకరు. వీరు "వైజయంతి" అను మాసపత్రికను స్థాపించి, అందులో నృసింహ పురాణము, అనిరుద్ధచరిత్ర మొదలగు ప్రాచీన ప్రబంధములేకాక, ప్రసన్న రాఘవము ధనంజయవిజయ వ్యాయోగము మున్నగు నవీన నాటకములను సుమనోమనోజ్ఞము మున్నగు వచన కావ్యములను గూడ ప్రకటించిరి. మహా మహోపాధ్యాయ కొక్కొండ వేంకటరత్నము పంతులువారును, అభినవ పండితరాయ మాడభూషి వేంకటాచార్యులు వారును వీరి యాస్థాన కవులు. కొక్కొండవారి బిల్వేశ్వరీయమును, మాడభూషివారి భారతాభ్యుదయమును ముద్రింపించి ప్రకటించినది వీరే. హరికథా పితామహుడు అజ్జాడాది భట్ట నారాయణ దాసు, బాటసారి యను కృతిని శ్రీ ఆనందాచార్యులవారి కంకితమిచ్చియున్నాడు. ఈ నడుమనే కీర్తిశేషులైన వేటూరి ప్రభాకరశాస్త్రిగారిని తొలుత ప్రోత్సహించినది వీరే. వీరుభయభాషలయందు పండితులు. తెనుగున మంజువాణీ విజయమను ప్రశస్తవచన కృతి రచించిరి.

ఉన్నత న్యాయస్థాన న్యాయవాదులలో ఆనందాచార్యులవారు పేరెక్కినవారు. ఒకవైపు భాష్యమయ్యంగా రున్నచో నెదుటిపక్షమున ఆనందాచార్యులవా రుండవలసినదే యన్నంత ప్రతిభాశాలురు - ఉత్తరాంధ్రదేశమున మొదటి బి. యల్. పట్టమును పుచ్చుకొనిన ప్రసిద్ధ న్యాయవాది, దానకర్ణుడు జయంతి కామేశము పంతులవారి కీయన సహాధ్యాయి. ప్రజాజీవితమునందు గూడ పాల్గొని 1894 సంవత్సరము అమరావతిలోని దేశీయ మహాజనసభ కధ్యక్షుడయ్యెను. ఆ పీఠము నధిష్ఠించిన యాంధ్రుడీయన యొక్కడే. చనిపోవు నాటికి వీరు, కలకత్తాలో సామ్రాజ్య శాసన సభలో సభ్యులుగా నుండేవారు. వీరి కుమారులు శ్రీనివాసాచార్యులుగారు - తండ్రి కీర్తి నిలువబెట్టి, భీష్మవిక్రమము సతీమణి మున్నగు పెక్కు గ్రంథములు రచించి, యీ తరువాత కీర్తిశేషులైరి.

శ్రీ కొక్కొండ వేంకటరత్నము పంతులుగారు క్రీ. శ. 1887 లో బిల్వేశ్వరీయమును రచించినపుడు దానిని ముద్రించిన శ్రీ పనప్పాకం అనంతాచార్యులవారిని గూర్చి చెప్పిన పద్యము.

"అవునీ శ్రీ పనపాక వంశజాడ
నంతాచార్యుడే కణ్వమా
నివరుండీ కృతియన్ శకుంతలను బూ
న్కిం బ్రోచి ముద్రించి యూ
నవ సింహోర్పణ మొప్పజేసె దన యా
నందంబు సంధిల్లదత్
స్తవనం బర్హముగాద చేయగను వి
శ్వామిత్రు డౌ నాకిటన్."